పెరిగిన పసుపు కొనుగోళ్లు

మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో పసుపు కుప్పలు

- మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్‌కు భారీగా ఆదాయం

మెట్‌పల్లి, ఏప్రిల్ 22: పసుపు క్రయ, విక్రయాలకు తెలంగాణలో నిజామాబాద్ తర్వాత రెండో అతిపెద్ద మార్కెట్‌గా మెట్‌పల్లి ప్రసిద్ధి. ఈ సీజన్‌లో గణనీయంగా పెరిగిన పసుపు క్రయ, విక్రయాలతో మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్‌కు మంచి ఆదాయం తెచ్చిపెడుతున్నది. నిజామాబాద్ మార్కెట్ కంటే ఇక్కడే ఎక్కువగా ధర పలకడం వల్లే పెద్ద ఎత్తున పసుపు అమ్మకానికి ఇక్కడికి అధికంగా తరలిస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ సీజన్ ప్రారంభమైనప్పటి నుంచి తొలిసారిగా మంగళవారం మెట్‌పల్లిలో పసుపు కాడి క్వింటాల్‌కు రూ. 16,001 పలికింది. ఈ ధర రాష్ట్రంలోని ఏ పసుపు మార్కెట్‌లోనూ ఇప్పటి వరకు నమోదు కాలేదు. పసుపు అధిక క్రయ, విక్రయాలతో మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్‌కు గతం కంటే ఈ సీజన్‌లో ఆదాయం గణనీయంగా పెరిగింది. 2023 ఏప్రిల్ 1 నుంచి 2024 మార్చి 31 వరకు 42985.10 క్వింటాళ్ల పసుపు కొనుగోళ్లు జరుగగా మార్కెట్‌కు 1 శాతం ఫీజు కింద రూ.37,80,803 ఆదాయం వచ్చింది. ఈ సీజన్ (2024 ఏప్రిల్ 1 నుంచి 2025 మార్చి 31)లో 48299.99 క్వింటాళ్ల పసుపు కొనుగోలు చేశారు. రూ. 46 కోట్ల 99 లక్షల 41 వేల 631 విలువ గల పసుపు కొనుగోలు చేయగా 1 శాతం ఫీజు కింద మార్కెట్‌కు రూ. 46 లక్షల 99 వేల 416 ఆదాయం వచ్చింది. ఈ నెల ఒకటి నుంచి 21వ తేదీ వరకు రూ.14 కోట్ల 71లక్షల 29 వేల 491 విలువ గల 12055 క్వింటాళ్ల పసుపు కొనుగోలు చేయగా, రూ. 14,71,295 ఆదాయం అదనంగా వచ్చింది. ఈ సీజన్ ముగిసే వరకు మరో రూ. 5 లక్షల నుంచి 10 లక్షల ఆదాయం వస్తుందని అంచనా వేస్తున్నారు. నిజామాబాద్ మార్కెట్‌తో పోల్చుకుంటే ఇక్కడే అధిక ధర పలకడం రైతులను ఆకర్షించింది. మెట్‌పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, కోరుట్ల, కథలాపూర్, మేడిపల్లి మండలాలతో పాటు నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి, మోర్తాడ్, ఏర్గట్ల, భీంగల్, నిర్మల్ జిల్లా ఖానాపూర్, మామడ, లక్ష్మణచందా, కడెం, తదితర ప్రాంతాల నుంచి పసుపును మెట్‌పల్లి మార్కెట్‌కు రైతులు తీసుకువస్తారు. పసుపు క్రయ, విక్రయాలు పెరగడంతో మార్కెట్ ఫీజు కింద ఆదాయం గణనీయంగా పెరిగింది.

పసుపు క్వింటాల్ @ రూ.16,001

మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్‌లో మంగళవారం రికార్డు స్థాయిలో పసుపు ధర పలికింది. పసుపు కాడి (కొమ్ము) క్వింటాల్‌కు గరిష్ఠంగా రూ. 16,001, కనిష్ఠంగా రూ.9,111, గోళ (మండ) గరిష్ఠంగా రూ. 13,511, కనిష్ఠంగా 9,006, చూర రకానికి గరిష్ఠంగా రూ.11,144, కనిష్ఠంగా రూ. 8,911 ధర పలికింది. ఈ రోజు 738 క్వింటాళ్ల పసుపు కొనుగోలు చేయగా, ఇప్పటి వరకు 48826 క్వింటాళ్ల పసుపు కొనుగోలు చేసినట్లు మార్కెట్ కమిటీ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి తెలిపారు.

రాయికల్: పట్టణంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

మల్లాపూర్: ముత్యంపేటలో కూరగాయల వ్యాపారికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

రాయికల్, ఏప్రిల్ 22: హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఈనెల 27న నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని బీఆర్ఎస్ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు దావ సురేశ్ పిలుపునిచ్చారు. రాయికల్ పట్టణంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ఎలిగేటి అనిల్‌కుమార్, అల్లీపూర్‌లో పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సభకు జనం తరలించడంపై సమన్వయ కమిటీ సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ మండలాధ్యక్షుడు మల్లేశ్‌యాదవ్, పట్టణ, మండల కోఆర్డినేటర్ శ్రీధర్ రెడ్డి, అల్లీపూర్ ప్యాక్స్ చైర్మన్ యాదవ నేని రాజలింగం, మండల ప్రధాన కార్యదర్శి కొండపల్కుల రత్నాకర్ రావు, మాజీ ఎంపీటీసీలు మోర విజయలక్ష్మి, వెంకటేశ్వర్లు, మండల మహిళా విభాగం అధ్యక్షురాలు స్పందన-సాగర్ రావు, సాయికుమార్, మహేశ్ గౌడ్, శ్రీరాముల సువర్ణ-సత్యనారాయణ, మాజీ కోఆప్షన్ సభ్యులు సోహైల్, వనిత-గణేశ్, నాయకులు లింగం గౌడ్, ఇంతియాజ్, బాబా, ప్రసాద్, రాంచంద్రం, వినోద్, మహేశ్, తిరుపతి, శ్రీను, మోహిద్, జగదీశ్, రాజేశ్, మల్లయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్ రజతోత్సవ సభకు రండి

మల్లాపూర్, ఏప్రిల్ 22: హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఈనెల 27న నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు రావాలని కోరుతూ ముత్యంపేట గ్రామంలో పార్టీ నాయకులు ఇంటింటికీ వెళ్లి ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గౌరు నాగేశ్, బీఆర్ఎస్ నాయకులు చింతల రమేశ్, రంజిత్, నాగరాజ్, లింగారెడ్డి, రాజం, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

భూసమస్యల పరిష్కారానికే 'భూభారతి'

సారంగాపూర్, ఏప్రిల్ 22: భూ సమస్యల పరిష్కారానికే భూ భారతి చట్టాన్ని ప్రవేశపెట్టినట్లు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని రైతువేదిక ఆవరణలో మంగళవారం భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించగా, ఎమ్మెల్యేతో పాటు కలెక్టర్ సత్యప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ మాట్లాడుతూ, భూ భారతి చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీవో మధుసూదన్, తహసీల్దార్ జమీర్, ఎంపీడీవో చౌదరపు గంగాధర్, మాజీ జడ్పీటీసీ మేడిపెల్లి మనోహర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సొల్లు సురేందర్, నాయకులు కొండ్ర రాంచందర్ రెడ్డి, గుర్రాల రాజేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన లోక బాపురెడ్డి

కథలాపూర్, ఏప్రిల్ 22: బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను కథలాపూర్ మండలానికి చెందిన మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి హైదరాబాద్‌లో మంగళవారం కలిశారు. హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఈనెల 27న నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతం చేయడంపై చర్చించారు. జగిత్యాల జిల్లా నుంచి సభకు జనం తరలించడం, వాహనాలు సమకూర్చడంపై చర్చించినట్లు లోక బాపురెడ్డి తెలిపారు.

కేటీఆర్‌తో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి

వసతులు కల్పించాలి

సారంగాపూర్, ఏప్రిల్ 22: కొనుగోలు కేంద్రాల్లో రైతులకు వసతులు కల్పించాలని కలెక్టర్ సత్యప్రసాద్ నిర్వాహకులకు సూచించారు. మండలంలోని కోనాపూర్ గ్రామంలో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ, తేమ శాతం వచ్చిన ధాన్యం తూకం వేసి మిల్లులకు పంపించాలని ఆదేశించారు. అలాగే, అర్వపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించి, కొనుగోళ్ల వివరాలు తెలుసుకున్నారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో ఆర్డీవో మధుసూదన్, తహసీల్దార్ జమీర్, ఎంపీడీవో చౌదారపు గంగాధర్, సింగిల్ విండో చైర్మన్లు మల్లారెడ్డి, ఏలేటి నర్సింహా రెడ్డి, మాజీ ఎంపీపీ కోలజమున శ్రీనివాస్, మల్లేశ్, సివిల్ సప్లయ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

జగిత్యాల, ఏప్రిల్ 22: క్రీడలతో స్నేహ భావం, మానసికోల్లాసం కలుగుతుందని విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని గీత విద్యాలయం గ్రౌండ్‌లో జిల్లా గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో గంగపుత్ర భీష్మ క్రికెట్ ట్రోఫీ-2025 నిర్వహించగా, ఆయన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, గంగపుత్రులతో తనకు ఆత్మీయ అనుబంధం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్లు అడువాల జ్యోతి, గిరి నాగభూషణం, నాయకులు అరవింద్, ఆరుముల్ల పవన్, మాజీ కౌన్సిలర్ రాజ్‌కుమార్, తిరుపతి, అరవింద్, రాజేశం, తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండలో చోరీ

కొడిమ్యాల, ఏప్రిల్ 22: నిద్రిస్తున్న మహిళ మెడలోంచి రెండున్నర తులాల బంగారు గొలుసు చోరీ చేసిన ఘటన నల్లగొండలో జరిగింది. ఎస్ఐ సందీప్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన చెన్నవేని నర్సవ్వ సోమవారం రాత్రి ఆరుబయట నిద్రిపోయింది. మంగళవారం ఉదయం చూసే సరికి తన మెడలో ఉన్న రెండున్నర తులాల బంగారు గొలుసు కనిపించలేదు. మెడకు చిన్నగాటు పడగా రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారని గమనించి పోలీసులకు సమాచారం అందించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చెప్పారు. అలాగే, నమిలకొండ లో పీర్ల మసీద్ తాళాలు పగులగొట్టి వెండి వస్తువులు ఎత్తుకెళ్లారని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

పాస్ పోర్ట్ పోయినది

తేది: 18-4-2025 శుక్రవారం రోజున NTPC, మాతంగి కాలనీలోని మా ఇంటి వద్ద నుండి మేడిపల్లి సెంటర్‌కి వెళ్తుండగా మార్గమధ్యంలో నాయొక్క ఒరిజినల్ Passport (No: RA8322423) పోయినది. దొరికిన వారు సంప్ర: M. యశ్నిక D/o. M. ప్రణయ్ కుమార్
సెల్: 99125 00330

పాస్ పోర్ట్ పోయినది

తేది: 18-4-2025 శుక్రవారం రోజున NTPC, మాతంగి కాలనీలోని మా ఇంటి వద్ద నుండి మేడిపల్లి సెంటర్‌కి వెళ్తుండగా మార్గమధ్యంలో నాయొక్క ఒరిజినల్ Passport (No: PB2187213) పోయినది. దొరికిన వారు సంప్ర: G. జ్యోత్స్న D/o. G. శ్రీనివాస్.
సెల్: 99125 00330

పాస్ పోర్ట్ పోయినది

తేది: 18-4-2025 శుక్రవారం రోజున NTPC, మాతంగి కాలనీలోని మా ఇంటి వద్ద నుండి మేడిపల్లి సెంటర్‌కి వెళ్తుండగా మార్గమధ్యంలో నాయొక్క ఒరిజినల్ Passport (No: S5081107) పోయినది. దొరికిన వారు సంప్ర: ప్రణయ్ కుమార్ M, S/o. రవీందర్ M.
సెల్: 99125 00330

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

సారంగాపూర్, ఏప్రిల్ 22: మండల కేంద్రంలో మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, కలెక్టర్ సత్యప్రసాద్ లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, తహసీల్దార్ జమీర్, ఎంపీడీవో చౌదారపు గంగాధర్, డీటీ రాజశేఖర్, ఆర్ఐ వెంకటేశ్, మాజీ జడ్పీటీసీ మేడిపెల్లి మనోహర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సొల్లు సురేందర్, మాజీ ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

రజతోత్సవ సభకు కదిలిరావాలి

అజ్మీరా రమేశ్‌కు కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న నాయకులు

సారంగాపూర్, ఏప్రిల్ 22: బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ఊరూరా కదిలి వచ్చి విజయవంతం చేయాలని మాజీ జడ్పీటీసీ కొల్ముల రమణ పిలుపునిచ్చారు. మంగళవారం బీర్‌పూర్ మండలంలోని తుంగూర్, కొల్వాయి, రంగసాగర్ గ్రామాల్లో ఆయన పర్యటించారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. అనంతరం రంగసాగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత అజ్మీరా రమేశ్‌కు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలధ్యక్షుడు నేరెళ్ల సుమన్‌గౌడ్, నాయకులు శాఖపురం లక్ష్మణ్, మేడిశెట్టి మల్లయ్య, సంగ శ్రీనివాస్, రాజమౌళి, రాజేందర్, సతీశ్, రాకేశ్, నరేందర్, శ్రీరాములు, గంగన్న, శ్రీను, చెట్ల శ్రీనివాస్, రామకృష్ణ, సతీశ్, రంగు మల్లేశం, బేర అశోక్, అనిల్, తిరుపతి, ప్రభాకర్, రవి, తదితరులు ఉన్నారు.

కన్నవారిని విస్మరిస్తే కఠిన చర్యలు

జగిత్యాల, ఏప్రిల్ 22: వయోవృద్ధులైన విస్మరిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ బీ సత్యప్రసాద్ హెచ్చరించారు. మంగళవారం తెలంగాణ అల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన వృద్ధుల సంరక్షణ చట్టం అవగాహన పోస్టర్లను ఆవిష్కరించి, మాట్లాడారు. కార్యక్రమంలో సీనియర్ సిటీజన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి వెల్ముల ప్రకాశ్‌రావు, కౌన్సెలింగ్ అధికారి పీసీ హన్మంతరెడ్డి, ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, ఎండీ యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పీ అశోక్‌రావు, కే సత్యనారాయణ పాల్గొన్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

మెట్‌పల్లి రూరల్, ఏప్రిల్ 22: విట్టంపేట శివారులోని వరద కాలువలో మంగళవారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు ఎస్ఐ కిరణ్‌కుమార్ తెలిపారు. మృతుడి ఎడమచేతిపై సూర్యుడి త్రిశూలం, కుడిచేతిపై హిందీలో లలిత పేరుతోపాటు పక్కన లవ్ సింబల్ పచ్చబొట్టు ఉన్నట్లు తెలిపారు. 25 నుంచి 30 ఏళ్లలోపు ఉంటాడని, ఎవరికైనా సమాచారం తెలిస్తే ఫోన్ 87126 56794లో సంప్రదించాలని సూచించారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో 'పోషణ్ పక్వాడా'

కోరుట్ల/జగిత్యాల రూరల్/రాయికల్/కథలాపూర్/మల్యాల, ఏప్రిల్ 22: కోరుట్ల పట్టణంలోని గోవిందగిరినగర్, పద్మపురివాడ, జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్, రాయికల్ మండలం అల్లీపూర్, మల్యాల, కథలాపూర్ మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో మంగళవారం పోషణ్ పక్వాడా కార్యక్రమంలో భాగంగా బాలింతలు, గర్భిణులకు పోషకాహారం, చిరుధాన్యాల వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా సంక్షేమాధికారి నరేశ్, మెడికల్ ఆఫీసర్లు అనూష, రజిత, ఐసీడీఎస్ అధికారులు మణెమ్మ, మమత, భారతి, హైమాదిబేగం, వీరలక్ష్మి, ఎంపీడీవో రమాదేవి, ఎంపీవో రవిబాబు, అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం వెంటవెంటనే తూకం వేయాలి

రాయికల్, ఏప్రిల్ 22: కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని వెంటవెంటనే కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ బీఎస్ లత సూచించారు. మండలంలోని అల్లీపూర్, ఉప్పుమడుగు, ఆలూరు, తాట్లవాయి, రామాజీపేట గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను మంగళవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎండీ ఖయ్యూం, సివిల్ సప్లయ్ డీటీ రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యనందించడమే ధ్యేయం

మేడిపల్లి, ఏప్రిల్ 22: ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడమే సర్కారు ధ్యేయమని విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. కట్లకుంట జడ్పీ ఉన్నత పాఠశాల, ఎంపీపీఎస్‌లో లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్, దమ్మన్నపేటలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. భీమారం మండలం రాజలింగంపేటలో రేణుకా ఎల్లమ్మ సిద్ధోగంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. లైబ్రరీ కోసం రూ. లక్ష విరాళం అందజేసిన నీలగిరి సత్యనారాయణరావు (ఇంజినీర్)ను అభినందించారు. ఈ సందర్భంగా విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యా విధానంలో సర్కారు మార్పులు తెచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్‌కుమార్, డీఈవో రాము, ఎంపీడీవోలు పద్మావతి, నీరజ, ఎంఈవో లక్ష్మీనర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

శునక విశ్వాసం

- గ్రామంలో మరణించిన వారి అంత్యక్రియలకు హాజరు

కర్మకాండ కోసం కుటుంబ సభ్యుల వెంట వెళ్తున్న శునకం

జగిత్యాల రూరల్, ఏప్రిల్ 22: బుక్కెడు బువ్వ పెడితే మన ఇంటి ముందు శునకం విశ్వాసంతో కాపలా కాయడమే మనం చూశాం. కానీ జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలో ఓ శునకం.. గ్రామంలో ఎవరూ చనిపోయినా అంతక్రియల్లో పాల్గొంటుంది. బంధువులు, గ్రామస్తులతో కలిసి శ్మశానం వరకు వెళ్తుంది. అంత్యక్రియల అనంతరం బంధువులతో పాటు స్నానం చేసి ఇంటి వరకు వెళ్తుంది. చనిపోయిన వారికి నిర్వహించే కర్మకాండల సమయంలో శ్మశానం వరకు కార్యక్రమాలు పూర్తయ్యే వరకు అక్కడే ఉంటుంది. మొదలు శునకం ప్రవర్తించే తీరును ఎవరు పట్టించుకోలేదు. కొన్ని నెలల క్రితం గ్రామంలో ఎవరూ చనిపోయిన వారి బంధువుల వెంట శ్మశానం వరకు వెళ్తుండడం చూచి గ్రామస్తులు ఆశ్చర్యపోతున్నారు.

'చంపినోడే సంతాప సభ పెట్టినట్లుంది'

కథలాపూర్, ఏప్రిల్ 22: రైతులను అరిగోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతు మహోత్సవ వేడుకలు జరపడమంటే.. చంపినోడే సంతాప సభ పెట్టినట్లుందని మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి ఆరోపించారు. తెలంగాణ రైతులకు ఆంధ్ర ప్రాంతం వారు వ్యవసాయం నేర్పించారని అనడం సిగ్గుచేటని మండిపడ్డారు. మంగళవారం భూషణరావుపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ వ్యాఖ్యలు యావత్ తెలంగాణ సమాజాన్ని అవమానపరిచినట్లు ఉన్నాయన్నారు. వెయ్యేళ్ల క్రితమే దక్కన్ ప్రాంతంలో సన్నబియ్యం పండించిన చరిత్ర తెలంగాణ రైతులదన్నారు. ఆంధ్రా పాలకుల మన్ననల కోసం ఇంతగా ప్రాకులాడడం సిగ్గుచేటని విమర్శించారు.

ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 22: ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు. జగిత్యాలలోని కలెక్టరేట్‌లో ఇంటర్ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులను మంగళవారం ఆయన ఇంటర్ విద్య జిల్లా నోడల్ అధికారి బొప్పరాతి నారాయణతో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ, ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు అత్యధిక మార్కులను సాధించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కొట్టాల తిరుపతిరెడ్డి, రాజయ్య, ఎస్ సునీత, ఎం శ్రీలత, శిల్ప, మాధవి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆలయాల్లో ఎమ్మెల్యే పూజలు

మల్లాపూర్/ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 22: మల్లాపూర్ మండలం రాఘవపేట గ్రామంలో మల్లన్న స్వామి జాతర, రేగుంటలోని లక్ష్మీ వేంకటేశ్వరస్వామి కల్యాణం, ఇబ్రహీంపట్నం మండలం యామాపూర్‌లో వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నేతలు, ఆలయ, వీడీసీ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో సామగ్రి దగ్ధం

జగిత్యాల రూరల్, ఏప్రిల్ 22: జగిత్యాల రూరల్ మండలం మోరపల్లి గ్రామానికి చెందిన అబ్జల్ బీ ఇంట్లో విద్యుదాఘాతంతో ఫ్రిడ్జ్ నుంచి మంటలు వచ్చి ఇంట్లోని సామగ్రి దగ్ధమైంది. అప్రమత్తమైన గ్రామస్తులు ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించారు. అగ్నిమాపక శాఖ అధికారులు ఘటనా స్థలానికి ఫైర్ ఇంజిన్‌తో వచ్చి మంటలను ఆర్పివేశారు. ఈ ప్రమాదంలో సుమారు లక్ష వరకు నష్టం జరిగినట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు.

వినియోగదారులకు నాణ్యమైన సేవలందిస్తాం

జగిత్యాల, ఏప్రిల్ 22: వినియోగదారులకు తక్కువ ధరలకే నాణ్యమైన సేవలు అందించడమే బీఎస్ఎన్ఎల్ సంస్థ లక్ష్యమని డివిజనల్ ఇంజినీర్ సీహెచ్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. జగిత్యాల టెలిఫోన్ ఎక్స్‌ఛేంజ్‌లో కస్టమర్ సర్వీస్ కాంప్ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా నూతన కస్టమర్లను చేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో జేటీవో ఉదయరాణి, శ్రీహరి, ముంజా, రఘువీర్, రవీందర్, మీనయ్య, లత, కనక, జహంగీర్, పాషా పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

మల్యాల, ఏప్రిల్ 22: మండల కేంద్రానికి చెందిన అల్లూరి శారద ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యులను మంగళవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరామర్శించారు. ఆయన వెంట నాయకులు ముత్యాల రాంలింగారెడ్డి, దొంగ ఆనందరెడ్డి, దారం ఆదిరెడ్డి, అల్లూరి రాజేశ్వర్‌రెడ్డి, శంకర్, తదితరులున్నారు.

రక్తదాన శిబిరం

జగిత్యాల రూరల్, ఏప్రిల్ 22: జిల్లా కేంద్రంలోని ఐఎంఏ హాల్లో మంగళవారం ఐఎంఏ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ జగిత్యాల అధ్యక్షుడు డాక్టర్ గూడూరి హేమంత్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, బ్లడ్‌బ్యాంక్ ఇన్‌చార్జి గీతిక, కోశాధికారి డాక్టర్ కోటగిరి సుధీర్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

గాలివాన బీభత్సం

కింద పడిపోయిన ట్రాన్స్‌ఫార్మర్

కొడిమ్యాల, ఏప్రిల్ 22: బలమైన ఈదురుగాలులతో గాలివాన మంగళవారం మధ్యాహ్నం మండలంలో బీభత్సం సృష్టించింది. చింతలపల్లి గ్రామంలో 15 విద్యుత్ స్తంభాలు, రెండు 11కేవీ ట్రాన్స్‌ఫార్మర్లు కిందపడిపోయాయి. హిమ్మత్‌రావుపేట ఎస్సీ కాలనీలో విద్యుత్ స్తంభాలు తెగిపోయాయి. చింతలపల్లిలో కోత దశలో ఉన్న వరి చేను నేలవాలగా, గింజలు రాలిపోయాయి. మండల కేంద్రంలో కొలకాని మహేందర్ చెందిన తోటలో మామిడికాయలు నేలవాలాయి. హిమ్మత్‌రావుపేటలో వ్యవసాయ పొలాల వద్ద రేకులు ఎగిరిపడ్డాయి. మండలంలో విద్యుత్‌కు సంబంధించి రూ.5లక్షల వరకు నష్టం వాటిల్లిందని ట్రాన్స్‌కో ఏఈ రఘునాథ్ తెలిపారు.

కాంట్రాక్ట్ అధ్యాపకులు సమ్మె

కొడిమ్యాల, ఏప్రిల్ 22: తమను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ నాచుపల్లి జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో కాంట్రాక్ట్ అధ్యాపకులు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం నాటికి నాలుగో రోజుకు చేరుకున్నది. తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ కళాశాల ఎదుట నిరసన తెలిపారు. కార్యక్రమంలో వినోద్‌కుమార్, రాకేశ్, వెంకటేశ్, రాజేశ్, దిలీప్, రాజేంద్రప్రసాద్, సుమ్రన్ సుల్తాన్, వివిధ విభాగాల కాంట్రాక్ట్ అధ్యాపకులు, తదితరులు ఉన్నారు.

పాఠశాలల వార్షికోత్సవం

కథలాపూర్/సారంగాపూర్, ఏప్రిల్ 22: కథలాపూర్ మండ